మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 10 ఏప్రిల్ 2024 పేజీలు 8

# మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



**దామరగిద్ధ మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని పిడెంపల్లి అన్నసాగర్ ఆశన్ పల్లి తదితర గ్రామాల్లో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణి క రెడ్డి భర్త విశ్వ విజిత్ రెడ్డిలు ఉగాది పర్వదిన సంద్భంగా మంగళవారం సాయంత్రం పలు ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే వెంట అయ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్**



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఉగాది పండుగ సందర్భంగా జర్నలిస్టులు, ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సంక్షేమానికి మొదటి పీట వేస్తుందని, వచ్చే మొదటి విడతలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకూబ్, రాజేందర్ గౌడ్, రఘువీర్, నరేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని రక్షిస్తే.. ఆ ధర్మమే రక్షిస్తుంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- వచ్చే ఏడాది అధికారికంగా ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించుకుందాం
- వివిధ రంగాల్లో సేవలు అందించిన 12 మందిని గుర్తించి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత గౌరవిద్దాం
- రైతుకు సకాలంలో వర్షాలు సమృద్ధిగా పాడి పంటలు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మనలను కాపాడుతుంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణాన్ని సంతోష్ కుమార్ ఆచార్య చేత నిర్వహించారు. అంతకు ముందు శిల్పారామంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి, డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా మహబూబ్‌నగర్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తన సొంత ఖర్చులతో ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉంది అని, ఇక నుంచి పేద గొప్ప తేడా లేకుండా కుల, బంధాలు అనే తేడా లేకుండా ఐక్యతా భావం తేవడానికి ఈ ఉగాది నాంధి కావాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఎన్నికల నిబంధనలు ఉండడం వల్ల అధికారికంగా ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించ లేక పోతున్నామని ఇక నుంచి ప్రతి సంవత్సరం అధికారికంగా ఉగాది పంచాంగ శ్రవణం కొనసాగించాలని ఆయన సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మహబూబ్ నగర్ పట్టణంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన 12 మందిని గుర్తించి వారిని ఘనంగా సన్మానించి గౌరవించుకోవాలని, అలాంటి వారిని చూసి కొందరైనా ప్రేరణ పొందే అవకాశం ఉంటుంది అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏమైనా సూచనలు సలహాలు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కి ఇస్తే వాటిని స్వీకరించి తదనుగుణంగా ఎంపిక చేయడం జరుగుతుంది అని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జరిగిన పంచాంగ శ్రవణాన్ని సంతోష్ కుమార్ ఆచార్య వివరిస్తూ ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురుస్తాయని, రైతులకు శుభాలను నొసగే సంవత్సరం శ్రీ క్రోధి నామ సంవత్సరం అని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అని,

మిగతా 2లో

## త్రైత సిద్ధాంతం తెలుగు క్యాలెండర్ ఆవిష్కరించిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత





**గద్వాల మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్రైత సిద్ధాంతము తెలుగు క్యాలెండర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సరిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సరం (38వ సం,,) కలియుగము 5125వ సం,, సందర్భంగా ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం ప్రజలకు శుభాలు, జయాలు, సంతోషాలు, సిరిసంపదలతో, ఆయూఆరోగ్య, భోగభాగ్యాలు, సౌభాగ్యలు కలగాలని ఆ భగవంతుని కోరినట్లు జెడ్పి చైర్ పర్సన్ సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి,తుమ్మల నర్సింహులు యాదవ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెదొడ్డి రామకృష్ణ, ఆనంద్ గౌడ్, స్వామి నాయుడు,ఖాజా, త్రైత సిద్ధాంత ప్రచారకర్తలు పెద్దతాండ మాజీ సర్పంచ్ తాన్యనాయక్ ,సత్యనారాయణ గౌడ్, రాంచందర్ గౌడ్, నిఖిల్, వంశీ, రాజేష్, సదాతుల తదితరులు ఉన్నారు.

## మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల ఫైనల్ మ్యాచ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపును పొందవచ్చునని క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో మొత్తం 23 జట్లు పాల్గొన్నాయని, ఇందులో ఫైనల్ మ్యాచ్లో కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పడక్కల్ గ్రామానికి చెందిన జట్టు, వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామ ఆర్కే టైటాన్స్ జట్లు తలపడ్డాయి. ఇందులో చిన్నమందడి గ్రామం ఆర్కే టైటాన్స్ మొదటి విజయం సాధించగా, పడక్కల్ గ్రామానికి చెందిన జట్టు రెండవ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యచంద్రారెడ్డి, కురుమూర్తి, మాజీ జడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్, నాయకులు మన్యం, సామేలు, కొమ్ము విష్ణు , తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని రక్షిస్తే.. ఆ ధర్మమే రక్షిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

సాంకేతిక రంగాల్లో అభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉంటాయని, పశు సంపద పెరుగుతుంది అని, ఆరోగ్యం, సంతోషం శ్రీ క్రోధి నామ సంవత్సరం ఇస్తుంది అని తెలిపారు. పంచాంగ శ్రవణం వినడం వల్ల శుభాలను, సద్గుణాలను అనుగ్రహం దొరుకుతుంది అని, శత్రువు నాశనం, దుస్వప్న ధ్వంసం ఫలితాలు లభిస్తాయి అని ఆయన తెలిపారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే కి ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి కి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కి వేద ఆశీర్వాదము అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ , టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్,సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, రాధా అమర్ , రాజేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పెద్ద విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ నాయకులు మద్ది యాదిరెడ్డి, జగపతి రావు, నాయకులు ఎన్ పి వెంకటేష్, కౌన్సిలర్లు తిరుమల వెంకటేశ్, లక్ష్మణ్ నాయక్, జాజి మొగ్గ నర్సింహులు, మోతిలాల్, నీరజ, ప్రశాంత్, గంజి వెంకట్రాములు, గోవింద్, ఖాజా పాషా, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులుగా అర్జున చారి నియామకం



**దేవరకద్ర ( కౌకుంట్ల )మేజర్ న్యూస్:** దేవరకద్ర పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అర్జున చారి నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అర్జున చారి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను విధిగా నిర్వహిస్తామని వారు తెలిపారు.తనను అధ్యక్షుడిగా నియమించినందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డికి అర్జున చారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సపాయి కార్మికుడు యువకుడు దుర్మరణం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని బీసీ కాలనీ దగ్గర అంబేద్కర్ చౌరస్తాలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ధన్వాడకు చెందిన సఫాయి బాలు ను గుర్తుతెలియని డీసీఎం వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి సఫాయి చంద్రప్ప ధన్వాడ పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఉగాది రోజే ఈ విషాదం జరగడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన డీఎస్ మహేష్



**పెద్దమందడి , మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్ మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డి ఎస్ మహేష్ కు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ వెల్టూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా, వెల్టూర్ గ్రామానికి సంతబజార్, బ్యాంకింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావాలని, గురుకుల పాఠశాల నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి , మల్లు రవి లను కోరడం జరిగిందని తెలిపారు. క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, ప్రజలందరికీ ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**గద్వాల మేజర్‌న్యూస్:** కెటిదొడ్డి మండల పరిధిలోని మంగళ వారం తెల్లవారుజామున అందాజ 5 గంటల సమయంలో కర్ణాటక రాయి చూరు జిల్లా వడ్లందొడ్డి గ్రామం నందిన్నే మీదుగా ఏలాంటి అనుమతి లేకుండా ఇసుక ను తరలిస్తుండగా రెండు ట్రాక్టర్లు ను పట్టుకొని కెటిదొడ్డి పోలీసు స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ రావు తెలిపారు. నందిన్నే గ్రామానికి చెందిన ఆంజనేయులు, నర్సింహులు,.డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా ఇసుక అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ఉగాది పంచాంగం ఆవిష్కరించిన మాజీమంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి చెందిన ఓరుగంటి మనోహర్ శర్మ రచించిన ఉగాది పంచాంగాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. పట్టణంలోని తన నివాసంలో మంగళ వారం వేద పండితులు ఓరుగంటి మనోహర్ శర్మ, నాగరాజు శర్మ ఆనంద శర్మ నితీష్ శర్మ లతో కలిసి ఆవిష్కరించారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... క్రోధి నామ సంవత్సరం ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రజలు, రైతాంగం పాడిపంటలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మనోహర్ శర్మతో పాటు వేద పండితులను శాలువాతో ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ తిరుమల్, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# సరాఫ్ బజార్‌లో ఇరుక్కు రోడ్లు..ట్రాఫిక్ సమస్య

### - రోడ్డు విస్తరణ చేస్తేనే సమస్య ఉండాదు



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా అంటేనే బంగారు కు మారుపేరు ఇక్కడి బంగారం కొనడానికి సుదూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి కొంటుంటారు. పట్టణ కేంద్రంలోని బంగారు దుకాణలు అన్ని ఒకేదగ్గర సరాఫ్ బజార్ ప్రాంతంలో ఉండటం వల్ల బంగారం కొనడానికి వచ్చే వారు , బంగారు దుకాణాల వ్యాపారస్తుల వాహనాలు రోడ్ల పైన ఎలా పడితే అలా ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలివేయడంతో దానికి తోడుగా సరాఫ్ బజార్ రోడ్లు ఇరుక్కుగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోందని. రహదారి విస్తరణ చేపట్టాలని చాలా సార్లు అధికారుల దృష్టికి తెచ్చిన, ధర్నాలు, రాస్తారోకోలు, పోరాటాలు చేసిన పలితం లేకపోయింది. ట్రాఫిక్ సమస్య వల్ల సరాఫ్ బజార్, కుమ్మరివాడ, బహార్పేట, దర్గా ప్రాంతం, ధోబివాడ కాలనీ రోడ్లు ఇరుకుగా ఉండటంతో ఇక్కడ కాలనీ వాసులు ఇళ్లకు వెళ్ళాలన్న ఎమర్జెన్సీ లో హాస్పిటల్ లకు పేషెంట్ లను తీసుకోని వెళ్ళాలన్న కూడా వాహనదారుల రాకపోకల తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు వెంటనే రహదారి విస్తరణ చేపట్టి ట్రాఫిక్ సమస్య తీర్చాలని, లేదంటే కనీసం ఇక్కడ రోడ్ల పైన నిలుపే వాహనదారులకు వాహనాలు నిలుపుకోవడానికి పార్కింగ్ అడ్డ చూపించాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కేంద్రం లో ఇంత పెద్ద సమస్య ఉన్న ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదు. ఇకనైనా పాలకులు అధికారులు ఇట్టి విషయం పై చర్చించి ప్రజా సమస్యను వెంటనే పరిష్కారించాలని కోరుతున్నారు.

# ప్రేరణ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనండి : డిఈఓ రవీందర్

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రేరణ పోర్టల్ వెబ్సైట్ ద్వారా ద్వారా నమోదు చేసుకున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, సీబీఎస్సీఈ, గురుకులాలకు చెందిన పాఠశాలలు ఎవరైతే పాఠశాల స్థాయిలో ఒక బాలుడు ఒక బాలిక ను ఎంపిక చేసి ప్రేరణ పోర్టర్లో నమోదు చేసుకొని ఉన్నవారు ఈ రోజు కేంద్రీయ విద్యాలయ, ఏనుగొండ పాఠశాల యందు నిర్వహించే జిల్లా స్థాయి ప్రేరణ పోటీలలో పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మంగళవారం ఓ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి విద్యార్థి తమ గుర్తింపు కార్డు తీసుకొని గైడ్ టీచర్ సహాయంతో రావాలని తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. ఈ పోటీలపై ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ ను సంప్రదించాలని సూచించారు.

## పూలే అంబేద్కర్ 4వ జాతర కరపత్రం విడుదల: మేకల వెంకటేష్



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఏప్రిల్ 27న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కళాభవన్ లో పూలే అంబేద్కర్ 4వ జాతర పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. జాతరకు సంబంధించిన కర్ర పత్రాలు విడుదల జాతరకు ప్రొఫెసర్ జానపద కళాకారులు మేధావులు మరియువిధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారు కావున పూలే అంబేద్కర్ జీవిత చరిత్ర వారు చేసిన సేవలను వివరిస్తూ రాత్రంతా ఆట ఆట మాటతో జాతర కొనసాగుతుంది కనుక కొత్తపల్లి మండలం దళితులు బహుజనులు మరియు వివిధ సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ జాతర కార్యకర్తలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ 4వ జాతర, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజు, మండల అధ్యక్షులు మేకల వెంకటేష్,కొత్తపల్లి కృష్ణయ్య,టి కృష్ణయ్య, లాల్ వెంకటయ్య, కే బాలరాజ్, శ్రీ శ్రీకాంత్, ఎల్,ఆంజనేయులు, పి కృష్ణయ్య, టి వెంకటేష్, ఎల్ శివ, తదితరులు పాల్గొని కర్ర పత్రం విడుదల చేశారు.

## పండగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** పండగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు మంగళవారం ఆమె ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధినామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని ప్రజల ఆశలు ఆకాంక్షించాలని ఆమె కోరారు. నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తుందని ఆమె తెలిపారు. తెలుగు ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను సంతోషంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాని ద్వేశాన్ని రూపుమాపుతు మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్ అని ఆమె తెలిపారు. జిల్లా ముస్లిం కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకొని పోలీస్ యంత్రాంగానికి శాంతి భద్రతల విషయంలో సహకరించాలని ఆమె కోరారు.

## నేటి యువతరం వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల ఫస్ట్ రైల్వే గేట్ దగ్గర ఉప్పేరు సుభాన్ ఏర్పాటుచేసిన శ్రీ రాధాకృష్ణ ట్రాన్స్పోర్ట్ ( ఎస్ ఆర్ కె టి )డైలీ పార్సెల్ సర్వీస్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత వివిధ వ్యాపార రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు. యువత చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి పైకి వచ్చి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థి సంఘం నుంచి అంచలంచలుగా ఎదుగుతూ ఉప్పేరు సుభాన్ శ్రీ రాధాకృష్ణ ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. యువకులు ఏదో ఒక వ్యాపారంలో దూసుకు వెళ్లాలని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని యువకులు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు వాల్మీకి, కృష్ణ, కురుమన్న,శివ, బి ఆర్ ఎస్ యువ నాయకులు గంజిపేట రాజు,పిడి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి హలింపాష,శివ,నరేష్, మహబూబ్, పరుశరాముడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూరి,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఎస్సై రామ్ లాల్





**మద్దూరు మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దూర్ మండల కేంద్రంలో మరియు పెదిరేపాడు గ్రామంలో ఎస్సై రామ్ లాల్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు మంగళవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించరు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎలక్షన్స్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## ఈడిగోనిపల్లిలో ఓపెన్ కబడ్డీ పోటీలను ప్రారంభించిన గ్రామ పెద్దలు





**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండలం లోని ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఈడిగోని పల్లి గ్రామంలో మంగళవారం గ్రామ పెద్దలు కోడిపుంజు తిమ్మప్ప, బడేసాబ్ యాదవ్, గోవిందు గ్రామస్తులతో కలిసి ఓపెన్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను స్నేహ సోదర భావంతో ఆడుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ప్రతి ఓటమి గెలుపుకు నాంది అవుతుంది కాబట్టి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. ఓపెన్ కబడ్డీలు బుధవారం కూడా కొనసాగుతాయనిఅన్నారు .కార్యక్రమంలో గ్రామస్తులు చిన్న సోమన్న, లింగం సోమన్న, సొంగలయ్య ,లాలన్న,గంగన్న, మల్దకల్, నర్సింహులు ,నరేష్ ,పల్లయ్య, చిన్న నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది కవిసమ్మేళనంలో పాల్గొన్న జిల్లా కవులు





**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శ్రీ క్రోధినామ ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వహించిన కవిసమ్మేళనంలో పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవులు కోట్ల వేంకటేశ్వరరెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం జరిగిన ఉగాది కవిసమ్మేళనంలో కోట్ల వేంకటేశ్వరరెడ్డి " ఉగాది ఒక భావగీతం "–అనే కవితను, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ "నాందీవాచకం" అనే కవితను చదివారు. అనంతరం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ కవులను శాలువా, నగదుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు డా.ఎన్.గోపి, గోరటి ఎంకన్న, సభాధ్యక్షులు డా.అమ్మంగి వేణుగోపాల్, యాకూబ్, కవులు పాల్గొన్నారు.

## ఎక్లాస్పూర్ చెక్పోస్ట్ వద్ద 427 గ్రాముల వెండి వస్తువులు పట్టివేత: ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా టౌన్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణ పేట జిల్లా కేంద్రనికి సమీపం లో ఉన్న రాష్ట్ర సరిహద్దు దగ్గర ఎక్లాస్ పూర్ గ్రామ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం, యద్గిరి జిల్లా, దంతాపూర్ గ్రామానికి చెందిన బి.విరేష్ అనే వ్యక్తి వద్ద 427 గ్రాముల వెండి వాటి విలువ 31,000/- రూపాయల విలువ గల వెండి వస్తువులు ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న సమయంలో చెక్పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకొని గ్రీవియస్ కమిటీకి పంపించడం జరిగిందని పేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవ్వరు నగదు మద్యం విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ వాటిని తీసుకువెళ్లే సమయంలో తగు పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## అయ్యప్ప దీక్ష సమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర అయ్యప్ప ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు అయ్యప్ప ప్రచార సమితి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు బస్టాండు దగ్గర ప్రయాణికులకు మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా గత నెలలో అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఆ కేంద్రంలోని ఉగాది పచ్చడి చేశారు.

## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు తిరుపతయ్య



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ రఘు మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా నాయకులు తిరుపతయ్య మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామవాసి కనమోని నరసింహ అనారోగ్యంతో చనిపోయాడు అతని కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. ఇటి విషయాన్ని స్వంత గ్రామ వాసి మంత్రి జూపల్లి కృష్ణరావు తనయుడు జూపల్లి అరుణ్‌కి తెలియజేయడం జరిగింది తక్షణ సహాయం కింద 10.000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. బోల్లు కురుమయ్య, కోమ శ్రీనివాసులు, టీచర్ వెంకటేష్, రజినీ బాబు, కరాల వెంకటేష్, మేకల నరేష్, యుగంధర్ గౌడ్ ,ఎరగొల రవి పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఉగాది పండుగ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో ఉగాది పండుగను ప్రజలు మంగళవారం రోజు సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు ఉగాది పండుగ అంటే కొత్త తెలుగు సంవత్సరం ప్రారంభమైందని శ్రీ శోభభకృతి నామ సంవత్సరం అయిపోయి శ్రీ క్రోధ నామ సంవత్సరం ప్రారంభమైందని ప్రజలు కొత్త బట్టలు ధరించి దేవాలయాలకు వెళ్లి పూజలు చేసుకుని ఇండ్లలో ఉగాది పచ్చడి చేసుకొని ఒకరికి ఒకరు పంచుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం పంచాంగ కర్తలచే దేవాలయం లో పంచాంగ శ్రవణ చెప్పుకున్నారు ఈ ఏడాది వర్షాలు ఏ విధంగా ఉన్నాయి ఏ పంటలకు అధిక దిగుబడి వస్తుందని రైతులు అయ్యగార్లను అడిగి తెలుసుకున్నారు

# షట్రుచుల సమ్మేళనమే ఉగాది

### - శ్రీ కోదండరామస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



**లింగాల, మేజర్ న్యూస్:** తెలుగు వాకిళ్లలో కొత్త సంవత్సరం అనగానే వెంటనే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చేది ఎన్నో ఔషధ గుణాలున్న షట్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి అని శ్రీ కోదండరామ స్వామి ఆలయ అర్చకులు రామాచార్యులు అన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని మండల పరిధిలో వివిధ గ్రామాలలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలను అందంగాలంకరించారు. భక్తులు ఆయ దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.లింగాలలో ప్రశస్థిగల పురాతనమైన రామాలయంలో అర్చకులు రామాచార్యులు, సుదర్శనాచార్యులు భక్తులకు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఉగాది విశిష్టతను వివరించారు. జీవితంలో వచ్చే కష్టసుఖాలను అందరూ అనుభవించాలని గుర్తు చేసేదే ఉగాది పచ్చడి అని అన్నారు. సుఖాలకు పొంగకు ,దుఃఖానికి కుంగకు సుఖ, దుఃఖాలను సమ భావంతో స్వీకరించు అనే ప్రగతిశీల సందేశాన్నిచ్చే షట్రుతుల సమ్మేళనం ఉగాది పచ్చడి అని అన్నారు. మనిషి క్రోధాన్ని వీడాలని సూచించే శ్రీకోది నామ సంవత్సరం శుభప్రదం అని అన్నారు. కొత్త తెలుగు సంవత్సరంలో చేయాల్సిన పనులకు ప్రణాళికలు రూపొందించడానికి పంచాంగ శ్రవణం దోహదపడుతుందని అన్నారు. అన్ని గ్రామాలలో కూడా తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# గంగారం అడవిలో చిరుత హల్ చల్

### - లేగ దూడను చంపి తినేసిన చిరుత పులి - భయాందోళనలో గంగారం లట్టుపల్లి గ్రామ ప్రజలు



**బిజినేపల్లి మేజర్ న్యూస్ :** గంగారం అడవిలో మరోసారి చిరుత పులుల హల్ చల్ అడవికి సమీపంగా ఉన్న గిరిజనుల గుండెల్లో గుబులు లేపింది. మండలంలోని వసురాం తాండకు చెందిన అంగోతు రాముడు నాయకకు చెందిన ఆవు దూడను ఆదివారం చిరుతపులి ఎత్తుకెళ్ళి పూర్తిగా తిని తలను మాత్రమే వదిలేసి వెళ్ళిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల మేరకు వసురాం తాండకు చెందిన అంగోత్ రాముడు నాయక్ రోజులాగే అడవికి సమీపంలో ఉన్న తన పొలంలో ఆదివారం రాత్రి కూడా అవులను కట్టేసి, దూడ మెడకు తాడు కట్టి వదిలేసి ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం పశువుల పాకలో దూడ కనిపించలేదు. చుట్టు పక్కల వెతకగా కొంతదూరంలో పూర్తిగా తినేసి తల, వెనక కాళ్ళు మిగిలిన చనిపోయిన దూడను గుర్తించి భయంతో తాండలోకి వచ్చి విషయాని ఫారెస్టు అధికారులకు తెలిపాడు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్టు అధికారులు పంచనామా చేసి చిరుతపులి అవుదూడను చంపి తినేసినట్లు గుర్తించారు. చిరుతపులుల సంచారం ఉందని, అడవికి పక్కనే ఉన్న భీముడి తాండ, మీట్యాతాండ, వసురాం తాండ, కిమ్యాతండ గిరిజనులు రాత్రిళ్ళు ఒక్కరిగా కాకుండా ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువ మందిగా వెళ్ళాలని సూచించారు. జన సంచారం లేని చీకటి సమయాల్లో తాగునీటి కోసం పోలాలకు చిరుత పులులు వస్తుంటాయని రాత్రి పూట పొలాలకు వెళ్ళోద్దని వారు హెచ్చరించారు.

# దాతల సహకారంతో నెరవేరిన పేదవాడి సొంతింటి కల

### - ఉగాది పర్వదినాన గృహప్రవేశం - బాదిత కుటుంబంలో వెల్లువిరిసిన సంతోషం



**లింగాల ,మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో నీడనిచ్చే ఇల్లు బూడిద పాలు కావడంతో కట్టుబట్టలతో వీధిన పడ్డ ఆ కుటుంబానికి దాతలు బాసటగా నిలిచి చేయూత అందించడంతో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరింది. మంగళవారం ఉగాది పర్వదినాన గృహప్రవేశం చేసిన ఆ కుటుంబంలో సంతోషం వెల్లి విరిసింది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామంలో విద్యుత్ ఘాతంతో జరిగిన అగ్ని ప్రమాదంలో జర్పుల భీమ్లా ఇల్లు అగ్నికి ఆహుతి కాగా ఎంతో నష్టం సంభవించింది. కట్టుబట్టలతో నిరాశ్రయులైన ఆ కుటుంబానికి దాతలు అండగా నిలిచి భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి ఆశ్రయం కల్పించాలని లక్ష్యంతో మాజీ ఉపసర్పంచ్ మార్కం పర్వతాలు 15వేలు, నర్సా ఆంజనేయులు 15వేలు, అతినారపు ఎల్ల స్వామి 15వేలు, మొగిలి మహేష్ 4 వేలు, పాత్లావత్ లక్ష్మణ్ 3వేలు, గోపిక నరేష్ 3 వేలు,నెల్లికుదురు నరేష్ 2 వెల రూపాయలు మరికొందరి దాతల సహకారంతో 60 వేల రూపాయలను విరాళాల రూపంగా సేకరించి ఇంటి నిర్మాణానికి తోడ్పాటు అందించారు. ఉగాది పండుగనాడు గృహప్రవేశం జరుపుకున్న జరుకుల భీమ్లా, బిచ్చాలి దంపతులు ఆనందంతో మాట్లాడుతూ ఇల్లు కాలిపోవడంతో ఇద్దరు కూతుర్లతో రోడ్డున పడి అనాధగా మారిన తన కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటూ ఇల్లు నిర్మించి ఇంట్లో నివాసం ఉండే విధంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఏమున్నామంటూ దాతలు సేవా దృక్పథంతో ముందుకు రావడం అందరికీ స్ఫూర్తిదాయకం.

# పెద్దమ్మ గుడికి మైక్ సెట్ వితరణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో గల పెద్దమ్మ గుడికి రేవంత్ మిత్రమండలి సభ్యులు మైక్ సెట్ అందజేశారు. క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్ననాటి మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనపై ఉన్న గౌరవాన్ని చాటుతూ పెద్దమ్మ తల్లి గుడికి మంగళవారం మైక్ సెట్ అందజేశారు. రేవంత్ రెడ్డి కృషి వల్లనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అందులో భాగంగానే ఆయన పేరిట అమ్మవారి అనుగ్రహం ఉండేందుకు గుడి పూజారి గంగాధర్ విజ్ఞప్తి మేరకు రేవంత్ మిత్ర మండలి సభ్యులు ముందుకు వచ్చి మైక్ సెట్ అందజేసినట్లు మిత్ర మండలి జిల్లా అధ్యక్షులు గౌని వంశీధర్ రెడ్డి తెలిపారు. మైక్ సెట్ వితరణకు ఆర్థిక సాయం చేసిన వారిలో జి.సురేందర్ రెడ్డి, జక్కుల రాములు యాదవ్, జగన్మోహన్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్, గుట్ట రవి సాగర్, ఎలక్ట్రిసిటీ వెంకట్, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి (పి. శ్రీను) జి. బాలస్వామి యాదవ్ తదితరులు ఉన్నారు.

# నేటి నుండి వసంత నవరాత్రులు ప్రారంభం

**ధరూర్ మేజర్‌న్యూస్:** చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి...అంటే 'ఉగాది' నుంచి మనకు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. అలాగే ఋతువులలో తొలి ఋతువైన వసంతఋతువు మొదలవుతుంది. ఈ వసంతఋతువుకు ఎంతో ప్రముఖ్యత ఉంది. శిశిరంలో.... ఆకులు రాల్చి సర్వస్వం కోల్పోయిన ప్రకృతికాంత... నవ పల్లవాలతో చిగిర్చి, పూల సోయగాలతో కనువిందులు చేస్తూ , సుగంధాల సేవలతో ప్రకృతి పురుషునకు మకరందాల విందులు అందించే.. ఈ వసంతఋతువు అంటే గుణరహితుడైన ఆ పరమాత్మునకు కూడా ఇష్టమే. అందుకే... 'ఋతూనా కుసుమాతరః' అని 'గీత'లో చెప్పాడు పరమాత్ముడైన శ్రీకృష్ణుడు. అనంతమైన కాలంలో, కేవలం ఏడాదికో రెండు నెలలు ఆయుష్షు ఉండే ఈ వసంతఋతువుకు ఎందుకంత ప్రాధాన్యత ?

ఈ వసంత ఋతువులోనే దేవదేవుడైన శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవునిగా అవనిపై అవతరించాడు. అదే శ్రీరామావతారం. అంతవరకూ రాక్షసుల యుద్ధాలతో విసిగి వేసారిన సర్వలోకాలు శ్రీరామ జననంతో మంచి రోజులు వచ్చాయని సంతోషించాయి. పుడుతునే సకల జీవకోటికీ ఆనందాన్ని కలిగించినవాడు శ్రీరాముడు. అందుకే.. సంవత్సరంలో తొలి పండుగ అయిన ఉగాది నుంచి శ్రీరామనవమి వరకూ 'వసంత నవరాత్రులు' సంబరంగా జరుపుకోవడం ఆచారమైంది. అయితే... తొమ్మిది రాత్రులే ఎందుకు జరుపుకోవాలి ? పదిరాత్రులు జరుపుకోకూడదా ? ఏమిటీ లెక్క ? అనే సందేహం చాలామందికి కలుగుతుంది. 'నవ' అంటే 'తొమ్మిది' అని 'కొత్త' అని రెండు అర్థాలు ఉన్నాయి. 'కొత్త' అంటే అంతవరకూ రాక్షస బాధలతో శోకమయంగా గడిపిన రాత్రులు పోయి ఆనందమయ నవరాత్రులు వచ్చాయి అని అర్థం. ఇక తొమ్మి రాత్రులు ఎందుకుచేయాలంటే....

- భగవంతుని ఆరాధనలో 'భక్తి' తొమ్మిది రకాలు శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మనివేదనం శ్రవణం - కీర్తనం - స్మరణం - పాదసేవనం - అర్చనం - వందనం - దాస్యం - సఖ్యం - ఆత్మనివేదనం. ఇవి నవవిధ భక్తిమార్గాలు. భాగవతోత్తములుగా ప్రసిద్ధిగాంచిన ఎందరో భక్తులు ఈ నవవిధ భక్తి మార్గలలో ఏదో ఒక మార్గాన్ని ఎంచకుని పరమాత్మని సన్నిధి చేరుకున్నవారే. నవరాత్రులు తొమ్మిది రోజులు ఒక్కొక్క రోజు, ఒక్కొక్క భక్తి మర్గాన్ని ఎంచుకుని, అలా తొమ్మిది రోజులు తొమ్మిది భక్తి మార్గాలతో భగవంతుని సేవించి తరించడానికే... ఈ నవరాత్రులను ఏర్పాటు చేసారు మన ఋషులు.

**వసంత నవరాత్రి మహిమ..**

సంవత్సర చక్రంలో వసంత శరదృతువులు రెండూ ప్రాణులకు రోగకారకమైనవి. కోరలతో భయంకరంగా ఉన్న తన నోరు తెరుచుకొని వికటాట్టాహాసం చేస్తూ, ప్రాణులను మృత్యుదేవత కబళించడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. అలా మృత్యుముఖంలో పడకుండా తప్పించుకోదలచిన వారు పరమేశ్వరిని సేవించి ఆమె అనుగ్రహాన్ని పొందాలి. అపమృత్యు వినాశినియై , సర్వాపద్దినివారిణియై విరాజిల్లే ఆ జగన్మాతను ప్రార్థించిన వారు ఆ యా ఋతువుల్లో రోగభాధలను , మృత్యుభయాన్ని జయించగలుగుతారని , ఇందుకై నవరాత్రులలో పరమేశ్వరిని పూజించాలని వ్యాసుడు జనమేజయునకు నవరాత్రి పూజా విధానాన్ని వివరించాడు. సంవత్సరారంభంలో చైత్ర శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు గల తొమ్మిది రోజులూ వసంత నవరాత్రాలు అని , అర్థ సంవత్సరం గడచిన తర్వాత శరదృతువు ఆరంభంలో ఆశ్వయుజు శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు గల తొమ్మిది రోజులూ శరన్నవరాత్రులు అని వ్యవహరింప బడతాయి. వసంత నవరాత్రులలో శ్రీరామచంద్రుని మనం ఆరాధిస్తాం. రామచంద్రుడు పురుష రూపంలో ఉన్న లలిలతాదేవి అని సాధకుల విశ్వాసం. "శ్రీరామో లలితాంబికా" అని పురాణాలు వివరిస్తున్నాయి. నేటికీ ఉత్తర భారతదేశంలో రామలీలా మహొత్సవాలు అనే పేరుతో వసంత నవరాత్రులలో దేవీ పూజలు నిర్వహించే సంప్రదాయం ఆచరణలో ఉన్నది. శరన్నవరాత్రులలో దేవిని ఆరాధించడం అనూచారంగా వస్తున్న ఆచారం. మానవునికి మళ్ళీ మళ్ళీ మాతృగర్భంలో నరకయాతనలు రాకుండా ఉండడానికి, తొమ్మిది నెలలు జీవుడు పడవలసిన బాధలు పునరావృతం కాకుండా ఉండడానికి, ప్రశాంత స్థితిని అనుభవించడానికి, నవరాత్రులలో ఆదిశక్తిని ఆరాధించాలని వ్యాసమహర్షి లోకానికి వెల్లడించాడు. నవరాత్ర పూజా విధానాన్ని సవివరంగా సాధకులకు అనుగ్రహించాడు. వ్యాస మహర్షి. నవరాత్రులకు ముందు రోజే కుంకుమ, పూలు, పండ్లు, సుగంధ ద్రవ్యాలు సిద్ధం చేసుకొని , మరునాడు (పాడ్యమినాడు) ప్రభాత సమయంలోనే పరమేశ్వరిని ప్రార్థిస్తూ "సంకల్పం" చెప్పాలి తాను భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులూ దేవిని పూజింపదలచినట్లు ఆమెకు విన్నవించు కోవడమే "సంకల్పం".

- తొలినాడు ముందుగా గణపతి పూజ, తరువాత పుణ్యాబవాచనం, అనంతరం అష్టదిక్పాలక ఆవాహనం చేసి, పూజా వేదికను సిద్ధం చేసుకోవాలి. విఘ్ననివారణ కోసం గణపతి ప్రార్థించడం గణపతి పూజ. పూజ జరుగు చున్న ప్రదేశము , సమయము , పూజకు సిద్ధమైన భక్తుని మనస్సు, పూజను తిలకించడానికి వచ్చిన బంధుమిత్రులందరికి మనస్సు , పవిత్రంగా ఉండాలని భావించడమే పుణ్యాహవాచనం. పూజా వేదికపై నలుదిక్కులా సూర్యుణ్ణి, గణపతిని, శివుణ్ణి, విష్ణువుని, నిలిపి, కేంద్రంలో పరాశక్తిని ప్రతిష్ఠించి ప్రశాంతమైన మనస్సుతో, నిర్మలమైన భావంతో పూజ సాగించాలి.

***"భావేషు విద్యతే దేవోన పాషాణన మృణ్మయేన ఫలం భావహీనానాం తస్మాత్ భావో హి కారణమ్"***

అని శాస్రం వివరిస్తోంది. శిలావిగ్రహాలలో, మట్టిబొమ్మలలో దేవుడున్నాడా ? అని అంటే అది 'భావనా' బలాన్ని బట్టి - అని శాస్త్రవేత్తలు అంటున్నారు. కనుక ఆ విగ్రహాలనో లేకమట్టిబొమ్మలనో ప్రతిమలుగా కాక , దివ్య శక్తికి ప్రతీకలుగా భావనం చేయడమే సాధనలో తొలిమెట్టు. శ్రద్ధాళువులైన వారు నవరాత్రులలో యాథాశక్తిగా దేవీ మంత్రాన్ని జపించాలి. గౌరీ పంచాక్షరీ, బాలా షడక్షరీ, నవార్ణ చండికా, పంచదశీ, షోడశీ మంత్రాలు అన్నీ దేవికి సంబంధించినవే. గురుముఖతః ఉపదేశం పొంది, విధానం తెలుసుకొని, నియమనిష్ఠలతో మంత్రానుష్ఠానం సాగించాలి. మంత్రము, యంత్రము, తంత్రము అనేవి మూడూ దేవీ పూజా విధానంలో ముఖ్యమైనవి. మంత్రానుష్ఠానం అయిన తరువాత పీఠపూజతో ప్రారంభించి షోడశోపచారాలతో దేవిని ఆరాధించి, సహస్రనామావళితో, అష్టోత్తర శతనామాలతో పూజించి, ధూప దీప నైవేద్యాలను, తాంబూల నీరాజనాలను సమర్పించి, యథాశక్తిగా గీత, వాద్య, నృత్య శేషాలతో అర్చించి, ఛత్ర చామరాలతో దేవికి సపర్యలు చేయాలి.

- ఈ తొమ్మిది రోజులూ దేవీ సంబంధమైన స్తోత్రాలతో, కథలతో దేవీ మహీమా విశేషాలతో కాలాన్ని దేవీ మయంగా భక్తి భావనతో దీక్షగా గడపాలి. కావ్యాలాప వినోదిని అయిన జగన్మాత సన్నిధిలో ఈ నవరాత్రులలో సౌందర్య లహరి, సప్తశతి , దేవీ బాగవతం మొదలైన దేవీ సంబంధమైన వ్మాయాన్ని పఠనం లేదా శ్రవణం చేయాలి. ఇలా తొమ్మిది రోజులూ పూజించి , పదవనాడు విజయ సూదకంగా విజయోత్సవం నిర్వహించాలి.

- ఈ నవరాత్రులలో కుమారీ పూజ, సువాసినీ పూజ బ్రాహ్మణ పూజ జరపడం దేవికి ప్రీతి పాత్రమైన విషయాలు. కుమారీ పూజలో పాడ్యమి నుండి నవమి వరకు వరుసగా రెండు సంవత్సరాల వయస్సు గల కన్య మొదలుకొని పది సంవత్సరాల కన్య వరకు ఆ యా దేవతా నామాలతో అర్చన చేసి సుగంధ ద్రవ్యాలు , మంగళ ద్రవ్యాలు సమర్పించాలి. "ఉపవాసేన నక్తేన ఏకభుక్తేన వా పునః" అనే శాస్త్ర సంప్రదాయాన్ని అనుసరించి, ఉపవాసంతో కాని, ఏక భుక్తంతో కాని, రాత్రి భోజనంతో గాని ఆహార నియమాన్ని విధించుకొని నవరాత్రి వ్రతం పాటించాలి.

పాడ్యమి నాడు రెండు సంవత్సరాల కన్య "కుమారిక !"
విదియనాడు మూడు సంవత్సరాల కన్య "త్రిమూర్తి ,"
తదియ నాడు నాలుగు సంవత్సరాల కన్య "కల్యాణి ,"
చవితినాడు ఐదు సంవత్సరాల కన్య "రోహిణి ,"
పంచమినాడు ఆఋ సంవత్సరాల కన్య"కాళిక ,"
షష్ఠినాడు ఏడు సంవత్సరాల కన్య "చండిక ,"
సప్తమినాడు ఎనిమిది సంవత్సరాల కన్య "శాంభవి ,"
అష్టమినాడు తొమ్మిది సంవత్సరాల కన్య "దుర్గ ,"
నవమినాడు పది సంవత్సరాల కన్య "సుభద్ర"

ఈ క్రమంలో ఆయా సంవత్సరాల వయః పరిమితి గల కన్యలను ఆరాధించడం వల్ల దారిద్ర్యనాశము, శత్రు వినాశము, దుఃఖ నివృత్తి, ఆయురారోగ్య బలాభివృద్ధి కలుగుతాయి. నవరాత్రి పూజా విధానంలో సప్తమినాడు సరస్వతిని, అష్టమినాడు దుర్గను, నవమినాడు లక్ష్మిని పూజించాలి. ఈ ముగ్గురికీ మహాసరస్వతి, మహాకాళి, మహాలక్ష్మి అని పేర్లు . వీరే ముగ్గురమ్మలు. నవరాత్రి పూజలలో ఎఱ్ఱని పుష్పాలు, ఎఱ్ఱని గంధం , ఎఱ్ఱని అక్షతలు ఎఱ్ఱని వస్త్రాలు దేవికి సమర్పించి, ఆమెను కుంకుంతో పూజించాలి. ఈ విధమైన పూజ ఆమెకు ప్రీతిపాత్రము. "రక్త గంధా, రక్త వస్త్రా, రక్తమాల్యాసులేపనా" అని అమ్మవారిని వర్ణించడంలోని అంతర్యం ఇదే. ఆ తల్లి సర్వారుణ. ఆమెకు సమర్పించే పూజా ద్రవ్యాలన్నీ ఎఱ్ఱగా ఉండడమే. ఆమెకు అభీష్టమని ఇందలి అంతరార్థం. ఎఱ్ఱని రంగు అగ్నివర్ణం. తామగ్ని వర్ణాం తపసా జ్వలన్తీం " అని వేద వ్మాయం వర్ణించింది. పవిత్రతకు సంకేతం అగ్ని. ఆమె ఆ రంగులో ఉన్నది - అంటే - పవిత్రతయే దైవము. అని అర్థం. ఆ రంగులో ఉన్న పూజా ద్రవ్యాలతోనే ఆమెను అరాధించాలి. అంటే సాధకుడు పవిత్ర హృదయం కలవాడై ఉండాలి - అని అంతరార్థం. వసంత నవరాత్రులలో, శరన్నవరాత్రులలో పరాశక్తిని అరాధించి అబీష్టసిద్ధిని పొందినవారు ఎందరో ఉన్నారు.

- రామచంద్రమూర్తి సీతాన్వేషణ ప్రయత్నంలో ఉండగా ఋష్యమూక పర్వతంపై సుగ్రీవునితో స్నేహం కలిసిన తర్వాత దేవిని ఆరాధించి సత్ఫలితం పొందాడు. దుర్భరమైన దారిద్ర్యంతో బాధపడుతున్న ఒకవైశ్యుడు దారిద్ర్య నివారాణోపాయం చెప్పవలసిందిగా ఒక విప్రుని ప్రార్థించి, దేవీ నవరాత్రి పూజలను గురించి తెలుసుకొని, దేవిని ఆరాధించి, సకల సంపదలనూ పొంది, దారిద్ర్యం నుండి విముక్తుడయ్యాడు. అజ్ఞాతవాసం ఆరంభించబోతూ, పాండవులు విరాట నగరంలో ప్రవేశించే ముందు జగన్మాతను సేవించి నిర్విఘ్నంగా అజ్ఞాతవాసం నిర్వహించి కృతార్థులయ్యారు. కనుక వసంత నవరాత్రులలో, శరన్నవరాత్రులలో మానవుడు ఆ పరాశక్తిని ఆరాధించి , ఐహిక, ఆముష్మిక సుఖ సంపదలను పొందవచ్చునని వ్యాసమహర్షి వివరించాడు.

## ఉగాది పండుగ సందర్భంగా కబడ్డీ సంబరాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాల సందర్భంగా ప్రాథమిక ఉన్నంత పాఠశాల మైదానంలో గ్రామానికి చెందిన తెలుగు లాలు, ముస్తఫా అనే వ్యక్తుల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామానికి చెందిన యువకులు పలు జట్లు ఏర్పడి పాల్గొన్నారు.పోటీలో విజేతగా నిలిచిన ప్రవీణ్ జట్టుకు మొదటి బహుమతి 2016 రూపాయలు,నవీన్ జట్టుకు రెండవ బహుమతి 1016 రూపాయలను నిర్వాహకులు అందజేశారు . విజేతలకు సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు, మాజీ సర్పంచులు కార్వాంగ పాపులు, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి కలిసి విజేతలకు బహుమతిని అందజేశారు. అలాగే ఈ క్రీడా పోటీల్లో సరదాగా వారు కూడా కాసేపు నువ్వా నేనా అంటూ తలపడ్డారు. రఘు మాట్లాడుతూ యువకులు క్రీడాలో రాణించి గ్రామానికి, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగ

### - హనుమత్ దేవాలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో ఉగాది పండుగ శ్రీ క్రోధినామ నూతన సంవత్సర పర్వదినాన్ని మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకించి మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ రామలింగేశ్వర శివాలయాల్లో భక్తులు ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు. పండుగ సందర్భంగా పట్రుచుల సమ్మేళనానికి ప్రతీకైనా ఉగాది పచ్చడిని అందరూ స్వీకరించారు. రైతులు ఉగాది పండగ తెలుగు నూతన శ్రీ క్రోధి నామ సంవత్సరాది సందర్భంగా వ్యవసాయ పనులను రైతులు సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. సాయంత్రం శ్రీ హనుమ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఉగాది ఉత్సవాలు

## - పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ప్రముఖులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర ఉగాది పండుగ పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో సంతోషంగా జరుపుకున్నారు.ఆయా గ్రామాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇళ్లల్లో తీపి పిండి వంటలతో తమ ఇష్టదైవాలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామాలలో పండుగ వాతావరణం కనిపించింది. ఆయా గ్రామాలలోని ఆలయాలలో అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి, లక్ష్మీదేవి అమ్మవార్లను జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దంపతులు ,మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ప్రధాన ఆలయంలో వేద పండితులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. అంతకుముందు ఆలయ అధికారులు ప్రముఖులను స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ప్రజాపాలనతోనే ప్రజలు సంతోషం : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనతోనే రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.మంగళవారం శ్రీ కురుమూర్తి స్వామిని





దర్శించుకున్న అనంతరం జాతర ప్రాంగణంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుగు నూతన క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని తద్వారా ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ పార్లమెంటు స్థానానికి చల్లా వంశీ చందర్ రెడ్డి పోటీ చేస్తున్నారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని మద్దతు పలికి గెలిపించాలన్నారు. పార్లమెంట్ ఎంపీ స్థానాన్ని గెలిచి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామని ఆయన తెలిపారు.బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు హామీలను అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని అలాంటి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన రాష్ట్ర ప్రజలను కోరారు.పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి దేవస్థానాన్ని అభివృద్ధి చేపడతామన్నారు.



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈసారి స్వామివారి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కథలప్ప, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, కో ఆప్షన్ మహమూద్, గూడూరు శేఖర్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

## - ఆలయాల్లో పంచాంగ పఠనం నిర్వహించిన పురోహితులు

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో మంగళవారం తెలుగు సంవత్సర శ్రీ క్రోధి నామ ఉగాది పర్వదినాన్ని వేడుకగా నిర్వహించుకున్నారు. పండగ సందర్భంగా గ్రామాల్లో లోగిళ్లన్నీ మామిడి తోరణాలతో కళకళలాడాయి.ప్రజలు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కౌకుంట్ల మండలంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చెన్నకేశవ స్వామి దేవాలయంలో కృష్ణమూర్తి జోషీ శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాది పండుగ పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు యువకులు, రైతులు పాల్గొన్నారు.



## కోట్ల హనుమన్ ఆలయంలో క్రోది నామ నూతన సంవత్సర ఉగాది సందర్భంగా పంచాంగంలో పాల్గొన్న గ్రామస్తులు





**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో క్రోది నామ నూతన సంవత్సర ఉగాది సందర్భంగా మంగళవారం కోట్ల హనుమన్ ఆలయంలో గ్రామ పెద్దల సమక్షంలో రాజు శర్మ పంతులు పంచాంగ శ్రవణం చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు పంచాంగంలో పాల్గొని శ్రావణం చేయించుకున్నారు. అనంతరం పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంపీపీ విజయలక్ష్మి , ఎంపీటీసీ సిపిరి వెంకటయ్య, గ్రామ పెద్దలు శివరాజ్, వెంకట్ రాములు గౌడ్, జంగం బాబు, సాక్షి రిపోర్టర్ చికిని అంజయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ కవాతు : %హ్%X% మురళి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల లోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని మరికల్ ఎస్ఐ మురళి తెలిపారు. మరికల్ మండలంలోని మద్వార్ మరియు పల్లె గడ్డ గ్రామాలలో ఎస్సై మురళి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఈరోజు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, %ఖుదీ్%% కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు

## ● ఆర్‌వి ఫౌండేషన్ సేవలు భేష్ ● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వజ్రేష్ యాదవ్.

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 9:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ...

ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి తుంగతుర్తి రవి పేదలకు ఉచిత వైద్య శిబిరాలు. రక్తదాన శిబిరాలతో పాటు ప్రతి సంవత్సరం మండువేసవిలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద అనేక ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేలాదిమంది ప్రజల దాహార్తిని తీర్చుతున్నాడని తుంగతుర్తి రవిని అభినందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ తన వంతుగా సామాజిక బాధ్యతగా గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రద్దీ ఎక్కువగా ఉండే మేడిపల్లి పోలీస్ స్టేషన్. హనుమాన్ మందిరం విష్ణుపురి కాలనీ. కార్య సిద్ధి వినాయక ఆలయం మేడిపల్లి, పీర్జాదిగూడ కమాన్ మొత్తం నాలుగు ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారులు, ప్రజలు ఉద్యోగులు. చలివేంద్రాలను వి నియోగించుకోవాలని ఈ వేసవిలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తుంగతుర్తి రవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బొక్క ప్రభాకర్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 09):ఉగాది పర్వదినం సందర్భంగా మంగళ వారం ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని ప్రతాప్ సింగారంలో మేడ్చల్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిని, మేడిపల్లిలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ప్రభాకర్ రెడ్డి వెంట ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,ఎన్ఎఫ్ సి నగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్ తదితరులు ఉన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు

## ● ఫిర్జాదిగూడ కమీషనర్ త్రిలేశ్వరరావు




ప్రజల దాహార్తి కోసం చలివేంద్రం ఏర్పాటు



మూగ జీవులకు నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09)ః వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లుగా కమిషనర్ త్రిశేశ్వర్ రావు తెలిపారు. వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా, నగర ప్రజల సౌకర్యార్థం ,ప్రయాణికుల కోసం, ప్రధాన కూడళ్ళు, బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజలు,ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిదంగా ప్రతి డివిజన్లో మూగజీవాలు తాగేందుకు సైతం ప్రత్యేకంగా పార్కులు, నర్సరీలు, కాలానీలలో నీటి తొట్టెలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి తొట్టెలో ఎల్లప్పుడూ నీరు నిల్వ ఉండేలా మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షించడం ద్వారా వేసవిలో మూగజీవాల దాహర్దిని తీర్చడానికి అవకాశం లభిస్తుందని కమిషనర్ తెలిపారు.

# మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం




పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మేయర్ వెంకట్ రెడ్డి డిప్యూటీ మేయర్, శివకుమార్ గౌడ్ ,చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 9:

తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకోని మంగళవారం మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో పంచాంగ కర్త ముదిగొండ నాగరాజు శర్మ పంచాంగ శ్రవనాన్ని చేశారు.శ్రీ క్రోధి నామ నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని జరగబోయే శుభఫలితాలు, రాషుల పై తదితర విషయాలపై ఆయన క్లుప్తంగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు దోంతిరి హరిశంకర్ రెడ్డి, ఎంపల్ల అనంతరెడ్డి, మధు. ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి. మాజీ చైర్మన్ పాశం బుచ్చియా దవ్, పాలక సభ్యులు, ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు వినోద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ నంబర్ – కమిషనర్ వేమన్ రెడ్డి




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 09) : మున్సిపాలిటీలో నీటి సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ 9154812 774ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ పి.వేమన్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు మండిపోతున్నం దున నల్లాలు ఓపెన్ చేసి వదిలిపెట్టకుండా నల్లాలను కట్టివేయాలని, నీటి వృదాను అరికట్టి తమకు సహకరించాలని తెలిపారు. హెల్ప్ లైన్ నంబర్ సోమవారం నుండి అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# 54వ ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09)ః మండల కేంద్రంలో ఘనంగా 54వ ఎన్ ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్ యుఐమండల అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.రా బోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎన్ఎస్ యుఐ నాయకులను అందరం కలిసి పార్లమెంట్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్ ముదిరాజ్ రాఘవేందర్ గౌడ్ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్తతో బైకు నడపడంతో ఓ వ్యక్తి మృతి



## ● రోడ్డు దాటుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు ● భార్య ఫిర్యాదుతో కేసు నమోదు ● ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి

తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09):కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని గౌతపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం గోపన్ పల్లి సమీపంలో అజాగ్రత్తతో ( అతివేగంగా ) బైకు నడపడంతో బైకుపై వెనుక ఉన్న వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .... పల్సర్ బైక్ పై తాండూరు నుండి ఓగీపూర్ స్వగ్రామానికి వెళుతున్న మ్యాథరి నరేందర్, మరో వ్యక్తి, నాగారం శీను బైకుపై స్పీడుగా వెళ్తుంటే రోడ్డు దాటుతున్న జావిద్ కు పల్సర్ బైక్ ఢీకొట్టడంతో జావిద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి .బైక్ పై వెనకాల కూర్చున్న ( మృతుడు ) కింద పడి నాగారం శ్రీను అక్కడికక్కడే మృతి చెందారు.జావిద్‌కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తాండూర్ 108లో పంపించడం జరిగిందని పేర్కొన్నారు.జావీద్ భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



నాగారం పురపాలక సంఘం పరిధిలో క్రోది నామ ఉగాది నూతన తెలుగు సంవత్సరం పురస్కరించుకుని నాగారం ఓల్డ్ విలేజ్ పరిహరాంజనేయ స్వామి దేవస్థానంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం వైభవంగా జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా బ్రహ్మశ్రీ రామకుమార్ శర్మ సన్మానించి నూతన సంవత్సరంలో ప్రజలకు అందరూ సుభిక్షంగా ఉండాలని సుఖసంతోషాలతో తులతూగాలని, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు.. కీసర, మేజర్ న్యూస్:

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఈరోజు శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో క్రికెట్ యూత్ మధు, అంజి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన శ్రీరంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి. మొదటి బహుమతి ప్రదాత వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 40,000/- రూపాయలు. రెండవ బహుమతి ప్రదాత : శ్రీ బీరం రాజశేఖర్ రెడ్డి (బ్రహ్మారెడ్డి హాస్పిటల్, పెబ్బేరు) 30,000/- రూపాయలు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నాగౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజా గౌడు, సింగల్ విండో డైరెక్టర్ లివాసుదేవ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య నాయుడు ,నాగరాజు, చ%శీ%ద్రాయుడు, బంకుల్ల రాముడు, తెలుగు నాగరాజు, సుధాకర్,తెలుగు శీను, చిన్న కురుమయ్య యాదవ్, వడ్డే బొజ్జ వెంకన్న,తులసి శేఖర్ నాయుడు, రాజు, మత్య శాఖ అధ్యక్షులు తెలుగు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ కీలకపాత్ర

### - జిల్లా ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు మహ్మద్ అవేజ్
### - ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



**పాలమూరు మేజర్‌న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో ఎన్ఎస్ యూఐ కీలకపాత్ర పోషించాలని జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1971లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎన్ఎస్ యూఐ ఏర్పడిందని అన్నారు. అప్పటి నుంచి విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎన్ఎస్ యూఐ నిరంతరం పోరాడుతుందన్నారు. ఎన్ఎస్ యూఐ సిద్ధాంతాలు నచ్చి విద్యార్థులు , యువత తమ సంస్థలో చేరుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ఎస్ యూఐ నుంచే చాలా మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో జాతీయస్థాయికి ఎదగారని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ అసెంబ్లీ అధ్యక్షులు మణి రత్నం, పట్టణ అధ్యక్షులు నరేష్ యాదవ్, జిల్లా నాయకులు శివ, సమీర్, మహ్మద్ ముజిబ్, హరీష్, షెహెబాజ్, సందీప్, రోహిత్, శివ, కేశవులు, నవీన్, ప్రవీణ్ , అవినాష్ , మహేష్, శశాంక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది సంబరాలు

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** తెలుగువారి పండుగలని చాలా అద్భుతంగా ఉంటాయని వాటిలో ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగ. ఉగాది పండుగ రోజున తీపి పులుపు చేదు వగ్గరు ఉప్పు కారంతో తయారుచేసిన పచ్చడిని ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారు. మండలంలోని ఆయా గ్రామాలలో నూతన తెలుగు క్రోధి నామ సంవత్సర సందర్భంగా గ్రామాలలోని దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి ముక్కులు నేర్చుకున్నారు. అర్చకులు పంచాంగాన్ని చదివి ఈ ప్రకృతి వైపరీత్యాలలో చోటు చేసుకునే వాతావరణం మార్పులు వర్షం సూచనలు రైతులకు అనుకూలమైన పంట సాగు తదితర అంశాల గురించి వివరించారు. మహిళలు ఉయ్యాలలో ఊగుతూ పాటలు పాడుతూ సంబరాలు రైతులు కాడెద్దులను ముస్తాబు చేసి సూర్యోదయానికి ముందే పంట పొలాలకు వెళ్లి కాడెద్దులతో భూమి పూజ నిర్వహించి దుక్కులు దున్నిన రైతన్నలు

# అందరి జీవితాలలో ఈ ఉగాది ఉషస్సులు నింపాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** అందరి జీవితాలలో ఈ ఉగాది ఉషస్సులు నింపాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా హమాలి సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ నాగరాజు సహకారం తో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు హమాలి సంఘం సభ్యులను మాజీ కౌన్సిలర్ నాగరాజు ను ఆయన అభినందించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అందరికీ ఉగాది పచ్చడి ని ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్ ఎన్ పి వెంకటేష్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, పెద్ద విజయ్ కుమార్, గోనెల శ్రీనివాస్, నాగరాజు, మాజీ కౌన్సిలర్ యాదయ్య, ఆంజనేయులు, జగదీష్, గోవర్ధన్, అంజి, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడు వెంకటేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర సమన్వయకర్త ద్యార పోగు వెంకటేష్ ప్రమాదానికి గురైన సంగతి తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత మూడు రోజుల క్రితం మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఆకస్మాత్తుగా పిల్లలు అడ్డం రావడంతో అదుపుతప్పి మోటార్ సైకిల్ కింద పడడంతో కుడికాలు కు బలమైన గాయమై ఎముక స్వల్ప క్రాక్ వచ్చిందని దాంతో సిమెంట్ పట్టివేసుకొని వారం రోజులు విశ్రాంతిలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్యం చేయించుకోవాలని తనకు కావలసిన అన్ని సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్ విభూది నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ యువజన మండలాధ్యక్షుడు రవి కిరణ్, నాయకులు లక్కాకుల సతీష్ చంద్రమౌళి, మన్నెంకొండ, కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు - ఆలయాల్లో పంచాంగ పటనం నిర్వహించిన పురోహితులు





**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో మంగళ వారం తెలుగు తెలుగు సంవత్సరాలు శ్రీ క్రోధి నామ ఉగాది పర్వది నాన్ని వేడుకగా నిర్వ హించుకున్నారు పండు గ సందర్భంగా గ్రామా ల్లో లోగిళ్లన్నీ మామిడి తోరణాలతో కళకళలాడాయి ప్రజలు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కేంద్రంలోని ఈదమ్మ దేవాలయం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు శ్రీనివాస్.నరసింహమూర్తి.సంతోష్. ఆలయ కమిటీ అధ్యక్షులు ఎడ్ల శంకర్. పిఏసిఎస్ శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ గ్రామ పెద్దలు బాల్ రెడ్డి అల్వాల్ రెడ్డి.వెంకట్ రెడ్డి. రాజేశ్వర్ తిరుపతి వెంకటేష్ బాలయ్య లక్ష్మారెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో లిక్కర్ పట్టివేత



**నారాయణ పెట్ టౌన్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణ పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొమ్మన్ పాడు గ్రామానికి చెందిన బి. మహేష్ సింగ్ అనే వ్యక్తి నారాయణపేట నుండి బైక్ పై అక్రమంగా లిక్కర్ తరలిస్తుంటే అప్పక్ పల్లి చౌరస్తా దగ్గర టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. పేట రూరల్ ఎస్సై కృష్ణదేవ్ ఇచ్చిన వివరణ ప్రకారం 36.05 లీటర్ల లిక్కర్ పట్టుకున్నట్లు, వాటి విలువ 15,862/- రూపాయలు ఉంటుందని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం తీసుకెళుతున్నందున బి మహేష్ సింగ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని రూరల్ ఎస్సై కృష్ణదేవ్ తెలిపారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456